

ఒప్పంద పత్రాలు చూపిస్తున్న
కోల్ ఇండియా అధికారి, హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ డైరెక్టర్ సంజయ్ సైగల్

బొగ్గు గనుల్లో హరిత విప్లవం

● పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి ● హార్ట్ ఫుల్‌నెస్ సంస్థతో ఒప్పందం

షాద్‌నగర్ అర్బన్/నందిగామ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా బొగ్గుతీసి నిరుయోగంగా వదిలేసిన గనుల్లో పచ్చదనాన్ని పెంచి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతి వనంలో గురువారం బొగ్గు, గనుల శాఖలకు సంబంధించిన సలహా సంఘ సమావేశం జరిగింది. మంత్రి కిషన్‌రెడ్డితో పాటు సహాయ మంత్రి సతీష్‌చంద్ర దుబే, గనులశాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు, కోలిండియా చైర్మన్ పీఎం ప్రసాద్, సింగరేణి సీఎండీ బల్‌రాంనాయక్, పలువురు సీఎండీలు పాల్గొన్నారు. నిరుపయోగంగా ఉన్న బొగ్గు గనుల్లో పచ్చదనాన్ని పెంపొందించి, పర్యాటక కేంద్రాలుగా వృద్ధి చేయడానికి శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ నుంచి సాంకేతిక విజ్ఞానాన్ని, సలహాలను తీసుకోవాలని నిర్ణయించారు. మంత్రుల సమక్షంలో కోల్ ఇండియా, సింగరేణి సంస్థలతో రాంచంద్ర మిషన్ హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. కోల్ ఇండియా లిమిటెడ్ టెక్నికల్ డైరెక్టర్ అచ్యుత్ ఘటక్, సింగరేణి సీఎండీ బల్‌రాంనాయక్‌తో హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ డైరెక్టర్ సంజయ్ సైగల్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి, మార్చుకున్నారు.



ఆపరేషన్ ముస్కాన్‌పై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

చిన్నారుల సంరక్షణే ధ్యేయంగా

ఆపరేషన్ ముస్కాన్ సాగాలి

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల సంరక్షణే ధ్యేయంగా ఆపరేషన్ ముస్కాన్ సాగాలని కలెక్టర్ హరిచందన అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ఆపరేషన్ ముస్కాన్(11)పై సమీక్ష ఏర్పాటు చేశారు. పోలీస్, రెవెన్యూ, కార్మిక, వైద్య ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థలతో కలెక్టర్ చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్‌ను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో అనాథ పిల్లలను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా తల్లిదండ్రులకు అప్పగించాలన్నారు. పని ప్రాంతాలు, బస్టాండ్లలో గుర్తించిన వారి వివరాలను సంబంధిత పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ శైలజ, ఆర్డీఓలు రామకృష్ణ, సాయిరాం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జాసన్, డీఈఓ రోహిణి, డీసీపీఓ శ్రీనివాస్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

టీబీ ముక్త్ భారత్ సమీక్షలో కలెక్టర్

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): టీబీ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్‌పై కేంద్ర, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అరుంధతి పట్నాయక్ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ హరిచందన దాసరి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో 29 వేల స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో మొబైల్ ఎక్స్‌రే మిషన్లు అందుబాటులోకి తీసుకొచ్చి మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు.

వాట్సాప్‌లో ఆస్తి పన్ను చెల్లింపు!

● అధునాతన సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్న జీహెచ్ఎంసీ

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పన్ను చెల్లింపునకు సాంకేతిక సేవల వినియోగ విస్తృతి పెంచాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. వాట్సాప్ ద్వారా బిల్లు చెల్లించే సేవలను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కసరత్తు చేపట్టింది. సాంకేతిక సంస్థల నుంచి ప్రతిపాదనల కోసం ఆసక్తి వ్యక్తీకరణ కోరుతూ(ఈఓఐ) నోటిఫికేషన్ ప్రకటించింది. వాట్సాప్‌లో బిజినెస్ అకౌంట్ ఓపెన్ చేయడం ద్వారా ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుముతోపాటు సంస్థకు రావాల్సిన ఇతరత్రా ఆదాయాల వసూలుకు శ్రీకారం చుట్టనున్నారు. బ్యాంకు ఖాతాలు, క్రెడిట్/డెబిట్ కార్డులు, యూపీఐ ద్వారా పన్ను చెల్లించవచ్చని ఓ అధికారి తెలిపారు.

వడ్ల విత్తనాలు తీసుకొని డబ్బులు ఇవ్వడం లేదని

'నూజివీడు సీడ్స్' ఎదుట రైతుల ఆందోళన

పేట్‌బషీరాబాద్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వడ్ల విత్తనాలు తీసుకొని డబ్బులు ఇవ్వడం లేదని సీడ్స్ పరిశ్రమ ఎదుట రైతులు గురువారం ఆందోళనకు దిగారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండల్ గెరిల్ల తండాకు చెందిన 150మంది రైతులు డీసీఎం, కార్లలో తరలివచ్చి కొంపల్లి మున్సిపల్ పరిధిలోని నూజివీడు సీడ్స్ పరిశ్రమ ఎదుట ఆందోళన చేపట్టారు. తమకు రూ. 1.50 కోట్లు రావాలని, పండించిన పంటకు డబ్బులు ఇవ్వకపోవడంతో ట్రాక్టర్ల కిస్తీలు కట్టలేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదన్నారు. సోమవారం డబ్బులు ఇస్తామని నూజివీడు సీడ్స్ ప్రొడక్షన్ మేనేజర్ హరిప్రసాద్ రైతులకు నచ్చజెప్పడంతో ఆందోళనను విరమించారు.

డాక్టర్ల కోసం క్లినిక్ టు కెమెరా పేరిట బూట్ క్యాంప్

● ఆగస్టు, సెప్టెంబరులో నిర్వహణ



మణి పవిత్ర

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అర్హత, నైపుణ్యంగల డాక్టర్లు ఆన్‌లైన్‌లో సమాచారం పంచుకోవడానికి ముందుకొస్తే అసత్య వార్తలను అడ్డుకోవచ్చన్నారు క్రియేటివ్ వెర్స్ స్టూడియో అధినేత్రి డాక్టర్ మణి పవిత్ర. క్లినిక్ టు కెమెరా అంటూ ఇటీవల తాము నిర్వహించిన బూట్ క్యాంప్‌నకు అపూర్వ స్పందన లభించిందని, అదే తరహా బూట్ క్యాంప్‌లను ఆగస్ట్, సెప్టెంబరులో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్యాంప్‌లకు కొంతమంది డాక్టర్లు పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఆన్‌లైన్‌లో అర్హత గల డాక్టర్లు కనిపించాల్సిన ఆవశ్యకతను వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లోని సంస్థ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం చాలా మంది ఆరోగ్య సమాచారం రీల్స్ ద్వారా పొందుతున్నారు. యూట్యూబ్ వీడియోలలో చూసినదే అసలైన సమాచారమనుకుంటున్నారు. ఇలాంటి సమయాల్లో డాక్టర్లు నిశ్శబ్దంగా ఉండటం ఎంతమేరకు సబబు అని ప్రశ్నించారామె.

రియల్ ఎస్టేట్ పేరుతో భారీ మోసం

(5వ పేజీ తరువాయి)

వసూలు చేశారు. ఈ మొత్తానికి ప్రామిసరీ నోట్లు, బ్యాంక్ చెక్కులు, ఎంఓయూలు ఇచ్చారు. వీరికి కొన్ని నెలల పాటు వడ్డీ చెల్లింపులు చేశారు. ఆ తరువాత పరారయ్యారు. మోసపోయామని గుర్తించిన బాధితులు బాచుపల్లి, కొల్లూరు, చందానగర్, మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు బెంగళూరులో మహేష్‌ను, నెల్లూరులోని కందుకూరులో ఉజ్వలను అరెస్టు చేసినట్లు డీసీపీ తెలిపారు. అయితే, షైన్ సొల్యూషన్స్, వెస్ట్రన్ ఆక్వా పేరుతో మహేష్ మరో రెండు కంపెనీలను కూడా ఏర్పాటు చేశాడని తమ విచారణలో గుర్తించినట్టు ఆయన తెలిపారు. కేసును ఆర్థిక నేరాల విభాగం ఇన్‌స్పెక్టర్ కె.వి.సుబ్బారావు బృందం దర్యాప్తు చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

మధ్యలోనే ఆగిన రోడ్డు పనులు

ఎల్లారెడ్డిగూడలో భారంగా గతుకుల ప్రయాణం.. ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

బంజారాహిల్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డిగూడలో శిథిలావస్థకు చేరిన ప్రధాన రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారింది. రోడ్డు కోసం నిధులు మంజూరై నెలలు గడుస్తున్నా గుత్తేదారు కొంత మేరకు నిర్మాణం చేసి మిగతాది నిర్మించకుండా వదిలేయడంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

70 శాతం పెండింగ్‌లోనే..

ఎల్లారెడ్డిగూడ ప్రధాన రహదారిలో కొన్ని సంవత్సరాల క్రితం రోడ్డు వేశారు. వివిధ పనుల నిమిత్తం తవ్వకాలు జరపగా రోడ్డంతా గతుకులమయంగా మారింది. పదే పదే ప్రతిపాదనల అనంతరం రోడ్డు నిర్మాణానికి ఇటీవల జీహెచ్ఎంసీ రూ.39 లక్షల నిధులు కేటాయించింది. ఎల్లారెడ్డిగూడ జలమండలి కార్యాలయం చౌరస్తా నుంచి మార్కెట్, కృష్ణా అపార్ట్‌మెంట్ మీదుగా అమీర్‌పేట చౌరస్తా వరకు రోడ్డు నిర్మించాలి. అయితే, ముందు డ్రైనేజీ పనులు పూర్తి చేసి, ఆ తర్వాత రోడ్డు పని ముగించాలని పాలకులు, అధికారులు బావించారు. ఈ మేరకు ప్రధాన రహదారి మొత్తం పైప్‌లైన్ పనులు పూర్తి చేశారు. ఇందు కోసం సుమారు మూడు నెలల సమయం పట్టింది. అనంతరం జలమండలి చౌరస్తా నుంచి రోడ్డు పనులు మొదలయ్యాయి. నిబంధనల ప్రకారం పాత రోడ్డును తొలగించి కొత్తది వేయాల్సి ఉంటుంది. అంతేగాకుండా కొంత మంది వ్యాపారులు ఫుట్‌పాత్‌ల కోసం రోడ్డు స్థలాన్ని ఆక్రమించుకున్నారనే వివాదం తెరమీదకు వచ్చింది. ఈ నేపథ్యంలో పనులు స్థానిక వెస్ట్రన్ ఎన్‌క్లేవ్ వద్దకు రాగానే బ్రేకులు పడ్డాయి. వ్యాపారులు పార్కింగ్‌గా ఉపయోగిస్తున్న స్థలాన్ని తొలగించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అయితే, అది సాధ్యం కాదని గుత్తేదారు చెప్పారు. దీంతో కొన్ని రోజులపాటు పనులు నిలిచిపోయాయి. తమకు వ్యాపారం జరగడం లేదని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేయడంతో గుత్తేదారు మరికొంత మేరకు రోడ్డు వేశాడు. మిగతాది అలాగే వదిలేశాడు. సుమారు 70 శాతం పనులు పెండింగ్‌లో ఉన్నాయి. అసలే గతుకుల రోడ్డు.. పైప్‌లైన్ కోసం తవ్వి వదిలేసిన వాటిలో వర్షపు నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్రమైన ఆటంకాలు ఏర్పడుతున్నాయి. స్థానికుల అభ్యంతరాలను చూపించి గుత్తేదారు రోడ్డు వేయకుండా తప్పించకుఉంటున్నారనే ఆరోపణలు వినబడుతున్నాయి.



కృష్ణా అపార్ట్‌మెంట్ వద్ద ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

ప్రమాదకరంగా మ్యాన్‌హోళ్లు

వర్షపు నీరు వెళ్లేందుకు ప్రత్యేకంగా పైప్‌లైన్‌తో కూడిన కాల్వ ఉండడంతో పాటు చాలా చోట్ల మ్యాన్‌హోళ్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రోడ్డు వేయడంతో మ్యాన్‌హోళ్లు కిందకు పోయాయి. దీంతో గోతులు ఏర్పడ్డాయి. చుట్టూ రాళ్లు పెట్టినప్పటికీ రాత్రి సమయంలో చాలా మంది వాహనదారులు కిందపడి గాయాలపాలవుతున్నారు. అంతేగాకుండా కృష్ణా అపార్ట్‌మెంట్ వద్ద వరదనీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన మ్యాన్‌హోల్‌పై మూత విరిగిపోవడంతో ప్రమాదకరంగా మారింది. అందులో ఎవరూ పడకుండా స్థానికులు పెద్ద కర్రను ఏర్పాటు చేశారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

ప్రధాన రహదారి శిథిలావస్థకు చేరడంతో రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశాం. 30 శాతం పనులు అయ్యాక అర్థం లేని కారణాలు చూపించి గుత్తేదారు పనులను మధ్యలోనే ఆపేశాడు. దీనివల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. జీహెచ్ఎంసీ కమిషనర్, ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటా.

- వనం సంగీతాయాదవ్, సోమాజిగూడ కార్పొరేటర్



మధ్యలోనే ఆగిన రోడ్డు పనులు

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ టికెట్ మాగంటి కుటుంబానికే



గోపీనాథ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆయన సోదరుడు మాగంటి వజ్రనాథ్

బంజారాహిల్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ టికెట్ మాగంటి గోపీనాథ్ కుటుంబానికే దక్కుతుందని ఆయన సోదరుడు వజ్రనాథ్ తెలిపారు. జూబ్లీహిల్స్‌లో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సంస్మరణ సభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపీనాథ్ చిత్రపటానికి వజ్రనాథ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తన సోదరుడి మరణం తరువాత కార్యకర్తలు మనోవేదనకు గురవుతున్నారని, వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పేందుకే సంస్మరణ సభ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మాగంటి గోపీనాథ్ లేని లోటు ఎవరూ పూడ్చలేనదని, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. ఉపఎన్నికల్లో తాను కూడా పోటీ చేస్తున్నట్టు స్పష్టం చేశారు. ఈ విషయం అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లినట్టు వివరించారు. అభ్యర్థి ఎంపికలో కేసీఆర్, కేటీఆర్ తుది నిర్ణయం తీసుకుంటారని, వారు ఎవరికి టికెట్ కేటాయించినా వారి గెలుపు కోసం పని చేస్తానని అన్నారు. కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు ఏ అవసరం వచ్చినా నేరుగా తనకు ఫోన్ చేయాలని వజ్రనాథ్ సూచించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

● కార్పొరేటర్ దేదీప్య



కార్పొరేటర్‌కు సమస్యలను వివరిస్తున్న స్థానికులు

పంజాగుట్ట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ దేదీప్య ప్రజలకు హామీనిచ్చారు. వెంగళరావునగర్ డివిజన్ కల్యాణ్‌నగర్ వెంచర్-1లో గురువారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం డీఈ రామచంద్రరాజు, ఏఈ అవినాష్, జలమండలి విభాగం మేనేజర్ ప్రేమ, షకీల్‌తో కలిసి కార్పొరేటర్ దేదీప్య పర్యటించారు. ఈ సందర్భంగా ధ్వంసమైన రహదారులు, మంచినీరు, వీధిదీపాలు, రోడ్లపై మురుగునీరు, ఇతర సమస్యలను స్థానికులు కార్పొరేటర్, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కార్పొరేటర్ త్వరలోనే సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని హామీనిచ్చారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు సత్యశ్రీ, విజయ, కుమార్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

యూసుఫ్‌గూడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకాల దీపక్ రెడ్డి తెలిపారు. యూసుఫ్‌గూడ డివిజన్‌లోని శ్రీకృష్ణనగర్ బీ, సీ బ్లాక్‌లలో డివిజన్ అధ్యక్షుడు రాజాతో కలిసి గురువారం ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గంగరాజు, ప్రశాంత్, క్రాంతి, కవిత, కల్పన పాల్గొన్నారు.

రహదారి తెరిపించాలని హైడ్రాకు ఫిర్యాదు

హైటెక్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): బోరబండ సైట్ 3, నవ భారత్‌నగర్ నుంచి మాదాపూర్‌కు వెళ్లే రహదారిని తెరిపించాలని కోరుతూ స్థానిక నాయకుడు కొత్త వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానికులు హైడ్రా కమిషనర్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. రోడ్డు మూసివేతతో 26 బస్తీల ప్రజలు రహదారి లేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే రహదారిని ఓపెన్ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరినట్టు వారు చెప్పారు.

గర్భాశయం తొలగించకుండానే అరుదైన సర్జరీ..!

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్ర జ్యోతి): తీవ్ర రక్తస్రావం, గర్భాశయ ఫైబ్రాయిడ్‌తో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ మహిళకు మెడికవర్ ఉమెన్ చైల్డ్ ఆస్పత్రిలో వైద్యులు అరుదైన శస్త్రచికిత్స నిర్వహించారు. గర్భాశయం తొలగించకుండా ఆమెకు సర్జరీ చేసినట్లు గురువారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఖమ్మంకు చెందిన నందిత (35)మహిళకు పెద్ద గర్భాశయ ఫైబ్రాయిడ్ సమస్యతో వైద్యులను ఆశ్రయించగా గర్భాశయం తొలగించాల్సి ఉంటుందని చెప్పారు. దీంతో ఆమె చికిత్సను వాయిదా వేస్తున్న క్రమంలో వారం క్రితం తీవ్రమైన రక్తస్రావంతో హిమోగ్లోబిన్ స్థాయి కేవలం 3.7జీఎం/డీఎల్‌గా ఉండగా అత్యవసర విభాగంలో అడ్మిట్ అయ్యారు. నందిత పాల్ పరిస్థితి వేగంగా క్షీణించడంతో ఆమెకు ఇప్పటికే 16 యూనిట్ల రక్తం ఎక్కించారు. గర్భాశయ ఫైబ్రాయిడ్ పరిమాణం 10సీఎం స్థానం కారణంగా, ప్రాణాంతక రక్త నష్టాన్ని నివారించడానికి హిస్టెరెక్టమీని సాధారణ చికిత్స నిర్వహిస్తారని, కానీ ఆమెకు ఫైబ్రాయిడ్‌ను తొలగిస్తూ గర్భాశయాన్ని సంరక్షించే ప్రక్రియ (అత్యవసర మయోమెక్టమీ)ను రోబోటిక్, లాపరోస్కోపిక్ సర్జన్ పృథ్వీ పెరుమ్, సర్జికల్ ఆంకాలజీ డాక్టర్ అజయ్ వరుణ్ రెడ్డి, అనస్థీషియా డాక్టర్ శిల్ప సహకారంతో నిర్వహించారు. శస్త్రచికిత్స సమయంలో రక్తస్రావాన్ని తగ్గించేందుకు, తాత్కాలిక గర్భాశయ ధమని అడ్డుకునే అధునాతన సాంకేతికతను ఉపయోగించామని, ఈ విధానం అధిక ప్రమాదంలోనూ ఫైబ్రాయిడ్‌ను సురక్షితంగా తొలగించేందుకు సహాయపడిందన్నారు. ఆమె పూర్తిగా కోలుకుందని డిశ్చార్జీ చేసినట్లు వైద్యులు వివరించారు.

గర్భిణికి అరుదైన చికిత్స..

బంజారాహిల్స్: గర్భిణికి అరుదైన చికిత్స చేసిన వైద్యులు తల్లి, కవలల ప్రాణాలను కాపాడారు. బంజారాహిల్స్ టీఎక్స్ ఆస్పత్రిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైద్యులు వివరాలను వెల్లడించారు. జహీరాబాద్‌కు చెందిన ఆయేషా సిద్దికా గర్భవతి. 28 వారాల కవలలున్న గర్భంతో డీసీడీఏ, తరచూ రక్తస్రావంతో బాధపడుతూ ఆమె తమ ఆస్పత్రికి వచ్చింది. పరీక్షలు నిర్వహించగా ప్లాసెంటా ప్రీవియా ఉందని నిర్ధారణ అయిందన్నారు. క్యాత్‌ల్యాబ్‌లో ముందుగా రక్తస్రావాన్ని ఆపినట్టు చెప్పారు. ప్లసెంటా పూర్తిగా కవర్ చేసిన గర్భాశయంపై కత్తిరించడం ప్రమాదకరం కావడంతో రియల్‌టైం అల్ట్రాసౌండ్ సహాయంతో కచ్చితమైన కోత విధించి కవల పిల్లలను సురక్షితంగా బయటకు తీసినట్టు చెప్పారు. ప్రస్తుతం తల్లి, పిల్లలు క్షేమంగా ఉన్నారని చెప్పారు. వైద్యులు శ్రుతి, సుధా, అవినాష్‌దాల్, మేనేజింగ్ డైరెక్టర్ దీప్‌రాజు, ఈడీ రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆగస్టు 13న దివ్యాంగుల మహాగర్జన

బర్కత్‌పుర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగుల పెన్షన్ రూ. 6 వేలు, ఆసరా పెన్షన్ రూ.4 వేలు, తీవ్ర వైకల్యం గల వారికి రూ. 15 వేలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 13న దివ్యాంగులు, ఆసరా పెన్షన్ దారుల మహాగర్జన నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎల్‌బీ స్టేడియంలో మహాగర్జన నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు ప్రకటిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లోనూ దివ్యాంగులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు.

హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేసిన ప్రముఖులకు అవార్డులు

పంజాగుట్ట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేసిన వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ పేరిట అవార్డ్స్ అందిస్తున్నామని వీవ్ మీడియా ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ సీఈఓ, గుర్తింపు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కొప్పుల వసుంధర తెలిపారు. విద్యార్థులు, ఇన్నోవేటర్స్ కోసం హైడియాథన్ స్టార్టప్ కాంపిటీషన్ కూడా నిర్వహిస్తున్నామన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీట్) కార్పొరేట్ డైరెక్టర్ వంశీరెడ్డి, డా. నవీన్, సంతోష్, ప్రణీత, తదితరులతో కలిసి ఆమె వివరాలు వెల్లడించారు. ఆగస్టు 21న వరల్డ్ ఎంటర్‌ప్రెన్యూర్ డే సందర్భంగా టీ హబ్ వేదికగా అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని చెప్పారు. అవార్డు కోసం తమ ఆవిష్కరణ పత్రాలను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ ప్రైడ్ ఆఫ్ హైదరాబాద్ డాట్ ఓఆర్జీ, స్టార్టప్ కాంపిటీషన్‌కు, డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ డాట్ డీట్. తెలంగాణ డాట్ జీఓవీ డాట్ ఇన్‌కు ఈనెల 27వ తేదీలోపు పంపించాలని సూచించారు. విజేతకు లక్ష రూపాయల ప్రైజ్‌మనీ అందజేస్తామని వారు తెలిపారు.

కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి

ఎర్రగడ్డ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ మానసిక ఆస్పత్రిలో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆస్పత్రి ఎదుట కార్మికులు నిరసన చేపట్టారు. వారికి సీఐటీయూ జూబ్లీహిల్స్ జోన్ కన్వీనర్ రాపర్తి అశోక్ మద్దతు తెలిపి మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులకు మే, జూన్ నెల జీతాలు చెల్లించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించేలా ఆస్పత్రి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు కనీస నెల వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సైదయ్య, ఓంప్రకాష్, శ్రీధర్, భాగ్యమ్మ, లక్ష్మీ, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో టీఆర్ఎస్ పోటీ

బర్కత్‌పుర, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో తెలంగాణ రక్షణ సమితి(టీఆర్ఎస్) పోటీ చేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ తెలిపారు. జూబ్లీహిల్స్ నుంచి తమ పార్టీ అభ్యర్థిగా కంచర్ల మంజుషాను పోటీలో నిలుపుతున్నట్లు ఆయన తెలిపారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజాసమస్యలే ఏజెండాగా ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తామన్నారు. బనకచర్ల ప్రాజెక్టుకు నిరసనగా ఈ నెల 19న ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నాయకులు శంకర్‌గౌడ్, రాజు, శ్యామల, స్వరూప, నాగభూషణం, రేఖ, శారద, లావణ్య పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ విజయారెడ్డి

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి: విజయారెడ్డి

బంజారాహిల్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని టీపీసీసీ నాయకురాలు, కార్పొరేటర్ విజయారెడ్డి అన్నారు. ఫిలింనగర్ రౌండ్ టేబుల్ స్కూల్‌లో పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు గురువారం ఆమె బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయారెడ్డి మాట్లాడుతూ, పేద విద్యార్థులకు చేయూతనందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పీజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు అందజేస్తున్నట్టు చెప్పారు. ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నట్టు విజయారెడ్డి తెలిపారు.

'ఖర్గే సభను విజయవంతం చేయాలి'

బోరబండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): ఎల్‌బీ స్టేడియంలో శుక్రవారం జరగనున్న కాంగ్రెస్ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నారని, ఈ సభకు పార్టీ నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ మురళీగౌడ్ కోరారు. రహ్మత్‌నగర్ డివిజన్ శ్రీరామ్‌నగర్‌లో పార్టీ నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ సమావేశానికి జూబ్లీహిల్స్ నుంచి కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. నాయకులు, ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు చంద్రమౌళి, శ్రీనివాస్‌గౌడ్, ఎండీ గౌస్, వినోద్, అబ్దుల్ ఖాదర్, ముత్యాల యాదగిరి, రమేశ్ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల మరమ్మతుకు చర్యలు

బోరబండ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కేంద్రాల మరమ్మతుకు చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ ప్రాంతంలోని పలు అంగన్వాడీ కేంద్రాలను గురువారం ఆయన పరిశీలించారు. రూ.17.50 లక్షల వ్యయంతో అంగన్వాడీ కేంద్రాలకు మరమ్మతులు, ఇతర సదుపాయాలు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సర్కిల్-19 ఏఈఈ భరత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వణిధర్, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

'మొబైల్ టాయ్‌లెట్ బస్సులను వాడండి'

ఖైరతాబాద్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మొబైల్ టాయిలెట్ బస్సులను రిపేర్ చేయించి వాడాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఖైరతాబాద్ కవాడిగుడ పార్కింగ్ యార్డును అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. జీహెచ్ఎంసీ వాహనాల షెడ్డులను పరిశుభ్ర వాతావరణంలో ఉంచాలని కమిషనర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ రఘుప్రసాద్, సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్, సర్కిల్ 18 ఈఈ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా పెద్దమ్మ తల్లి శాకాంబరీ ఉత్సవాలు

బంజారాహిల్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయంలో శాకాంబరీ ఉత్సవాలు కనుల పండువగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం సప్తశతి పారాయణం, దేవతాహవనాలు, రుద్రాభిషేకం, దేవీ భాగవత పారాయణం, కుంకుమార్చన పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక అభిషేకం అనంతరం అమ్మవారిని కూరగాయలతో అలంకరించారు. శుక్రవారం పూర్ణాహుతి, అమ్మవారికి పల్లకి సేవ నిర్వహించడంతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

అన్నపై తమ్ముడి దాడి

బంజారాహిల్స్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అన్నపై తమ్ముడు దాడి చేసిన ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్‌పేట్ నాలా వద్ద నివాసముండే శ్రీనివాస్ సోదరుడు బాలరాజు ఈ నెల 2న ఫోన్ కోసం తల్లితో గొడవ పడ్డాడు. విషయం తెలుసుకున్న శ్రీనివాస్ తమ్ముడిని పిలిచి మందలించాడు. ఆగ్రహానికి గురైన బాలరాజు అక్కడే ఉన్న పారతో సోదరుడు శ్రీనివాస్ తలపై కొట్టాడు. తీవ్ర గాయాలపాలైన శ్రీనివాస్ తమ్ముడిపై ఫిలింనగర్ పీఎస్‌లో గురువారం ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఒప్పంద పత్రాలు చూపిస్తున్న కోల్ ఇండియా అధికారి, హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ డైరెక్టర్ సంజయ్ సైగల్

బొగ్గు గనుల్లో హరిత విప్లవం

● పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి ● హార్ట్ ఫుల్‌నెస్ సంస్థతో ఒప్పందం

షాద్‌నగర్ అర్బన్/నందిగామ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా బొగ్గుతీసి నిరుపయోగంగా వదిలేసిన గనుల్లో పచ్చదనాన్ని పెంచి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతి వనంలో గురువారం బొగ్గు, గనుల శాఖలకు సంబంధించిన సలహా సంఘ సమావేశం జరిగింది. మంత్రి కిషన్‌రెడ్డితో పాటు సహాయ మంత్రి సతీష్‌చంద్ర దుబే, గనులశాఖ కార్యదర్శి వీఎల్ కాంతారావు, కోలిండియా చైర్మన్ పీఎం ప్రసాద్, సింగరేణి సీఎండీ బల్‌రాంనాయక్, పలువురు సీఎండీలు పాల్గొన్నారు. నిరుపయోగంగా ఉన్న బొగ్గు గనుల్లో పచ్చదనాన్ని పెంపొందించి, పర్యాటక కేంద్రాలుగా వృద్ధి చేయడానికి శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ నుంచి సాంకేతిక విజ్ఞానాన్ని, సలహాలను తీసుకోవాలని నిర్ణయించారు. మంత్రుల సమక్షంలో కోల్ ఇండియా, సింగరేణి సంస్థలతో రాంచంద్ర మిషన్ హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. కోల్ ఇండియా లిమిటెడ్ టెక్నికల్ డైరెక్టర్ అచ్యుత్ ఘటక్, సింగరేణి సీఎండీ బల్‌రాంనాయక్‌తో హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ డైరెక్టర్ సంజయ్ సైగల్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి, మార్చుకున్నారు.



ఆపరేషన్ ముస్కాన్‌పై అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

చిన్నారుల సంరక్షణే ధ్యేయంగా

ఆపరేషన్ ముస్కాన్ సాగాలి

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): చిన్నారుల సంరక్షణే ధ్యేయంగా ఆపరేషన్ ముస్కాన్ సాగాలని కలెక్టర్ హరిచందన అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ఆపరేషన్ ముస్కాన్(11)పై సమీక్ష ఏర్పాటు చేశారు. పోలీస్, రెవెన్యూ, కార్మిక, వైద్య ఆరోగ్యం, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థలతో కలెక్టర్ చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్‌ను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో అనాథ పిల్లలను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా తల్లిదండ్రులకు అప్పగించాలన్నారు. పని ప్రాంతాలు, బస్టాండ్లలో గుర్తించిన వారి వివరాలను సంబంధిత పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ శైలజ, ఆర్డీఓలు రామకృష్ణ, సాయిరాం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జాసన్, డీఈఓ రోహిణి, డీసీపీఓ శ్రీనివాస్, తహసీల్దార్లు పాల్గొన్నారు.

టీబీ ముక్త్ భారత్ సమీక్షలో కలెక్టర్

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): టీబీ ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్‌పై కేంద్ర, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి అరుంధతి పట్నాయక్ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ హరిచందన దాసరి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో 29 వేల స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో మొబైల్ ఎక్స్‌రే మిషన్లు అందుబాటులోకి తీసుకొచ్చి మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు.

వాట్సాప్‌లో ఆస్తి పన్ను చెల్లింపు!

● అధునాతన సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్న జీహెచ్ఎంసీ

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): పన్ను చెల్లింపునకు సాంకేతిక సేవల వినియోగ విస్తృతి పెంచాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. వాట్సాప్ ద్వారా బిల్లు చెల్లించే సేవలను వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కసరత్తు చేపట్టింది. సాంకేతిక సంస్థల నుంచి ప్రతిపాదనల కోసం ఆసక్తి వ్యక్తీకరణ కోరుతూ(ఈఓఐ) నోటిఫికేషన్ ప్రకటించింది. వాట్సాప్‌లో బిజినెస్ అకౌంట్ ఓపెన్ చేయడం ద్వారా ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రుసుముతోపాటు సంస్థకు రావాల్సిన ఇతరత్రా ఆదాయాల వసూలుకు శ్రీకారం చుట్టనున్నారు. బ్యాంకు ఖాతాలు, క్రెడిట్/డెబిట్ కార్డులు, యూపీఐ ద్వారా పన్ను చెల్లించవచ్చని ఓ అధికారి తెలిపారు.

వడ్ల విత్తనాలు తీసుకొని డబ్బులు ఇవ్వడం లేదని

'నూజివీడు సీడ్స్' ఎదుట రైతుల ఆందోళన

పేట్‌బషీరాబాద్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): వడ్ల విత్తనాలు తీసుకొని డబ్బులు ఇవ్వడం లేదని సీడ్స్ పరిశ్రమ ఎదుట రైతులు గురువారం ఆందోళనకు దిగారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండల్ గెరిల్ల తండాకు చెందిన 150మంది రైతులు డీసీఎం, కార్లలో తరలివచ్చి కొంపల్లి మున్సిపల్ పరిధిలోని నూజివీడు సీడ్స్ పరిశ్రమ ఎదుట ఆందోళన చేపట్టారు. తమకు రూ. 1.50 కోట్లు రావాలని, పండించిన పంటకు డబ్బులు ఇవ్వకపోవడంతో ట్రాక్టర్ల కిస్తీలు కట్టలేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇచ్చే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదన్నారు. సోమవారం డబ్బులు ఇస్తామని నూజివీడు సీడ్స్ ప్రొడక్షన్ మేనేజర్ హరిప్రసాద్ రైతులకు నచ్చజెప్పడంతో ఆందోళనను విరమించారు.

డాక్టర్ల కోసం క్లినిక్ టు కెమెరా పేరిట బూట్ క్యాంప్

● ఆగస్ట్, సెప్టెంబరులో నిర్వహణ



మణి పవిత్ర

హైదరాబాద్ సిటీ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): అర్హత, నైపుణ్యంగల డాక్టర్లు ఆన్‌లైన్‌లో సమాచారం పంచుకోవడానికి ముందుకొస్తే అసత్య వార్తలను అడ్డుకోవచ్చన్నారు క్రియేటివ్ వెర్స్ స్టూడియో అధినేత్రి డాక్టర్ మణి పవిత్ర. క్లినిక్ టు కెమెరా అంటూ ఇటీవల తాము నిర్వహించిన బూట్ క్యాంప్‌నకు అపూర్వ స్పందన లభించిందని, అదే తరహా బూట్ క్యాంప్‌లను ఆగస్టు, సెప్టెంబరులో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ క్యాంప్‌లకు కొంతమంది డాక్టర్లు పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. ఆన్‌లైన్‌లో అర్హతగల డాక్టర్లు కనిపించాల్సిన ఆవశ్యకతను వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లోని సంస్థ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం చాలా మంది ఆరోగ్య సమాచారం రీల్స్ ద్వారా పొందుతున్నారు. యూట్యూబ్ వీడియోలలో చూసినదే అసలైన సమాచారమనుకుంటున్నారు. ఇలాంటి సమయాల్లో డాక్టర్లు నిశ్శబ్దంగా ఉండటం ఎంతమేరకు సబబు అని ప్రశ్నించారామె.

రియల్ ఎస్టేట్ పేరుతో భారీ మోసం

(5వ పేజీ తరువాయి)

వసూలు చేశారు. ఈ మొత్తానికి ప్రామిసరీ నోట్లు, బ్యాంక్ చెక్కులు, ఎంఓయూలు ఇచ్చారు. వీరికి కొన్ని నెలల పాటు వడ్డీ చెల్లింపులు చేశారు. ఆ తరువాత పరారయ్యారు. మోసపోయామని గుర్తించిన బాధితులు బాచుపల్లి, కొల్లూరు, చందానగర్, మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు బెంగళూరులో మహేష్‌ను, నెల్లూరులోని కందుకూరులో ఉజ్వలను అరెస్టు చేసినట్లు డీసీపీ తెలిపారు. అయితే, షైన్ సొల్యూషన్స్ వెన్ట్రస్ అక్వా పేరుతో మహేష్ మరో రెండు కంపెనీలను కూడా ఏర్పాటు చేశాడని తమ విచారణలో గుర్తించినట్టు ఆయన తెలిపారు. కేసును ఆర్థిక నేరాల విభాగం ఇన్‌స్పెక్టర్ కె.వి.సుబ్బారావు బృందం దర్యాప్తు చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

ఉచిత శిక్షణలో రాణిస్తున్న మహిళలు

● నైపుణ్యంతో మహిళా సాధికారికత
● మహిళల ఉపాధికి ఏబీవీ ఫౌండేషన్ తోడ్పాటు



మహిళలు కుట్టిన బ్లౌజులు

స్వయం ఉపాధితో మహిళలు రాణించేందుకు అటల్ బిహారీ వాజ్‌పేయి ఫౌండేషన్ (స్వచ్ఛంధ సంస్థ) తోడ్పాటును అందిస్తుంది. రాంగోపాల్‌పేట్ డివిజన్ ప్రాంతంలోని పాన్‌బజార్‌లో గల కమ్యూనిటీ హాల్లో ఏబీవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ సెంటర్ ద్వారా రెండున్నర ఏళ్లుగా దాదాపు 200 మందికి పైగా మహిళలు వివిధ వృత్తుల్లో శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందుతున్నారు. ఇక్కడ వివిధ కోర్సులను నేర్పించడంతో పాటు వారికి సర్టిఫికెట్లను కూడా అందిస్తున్నారు. ఈ సెంటర్‌లో రాంగోపాల్‌పేట్ డివిజన్ ప్రాంతంలోని పలు బస్తీల మహిళలే కాక ఇతర డివిజన్లలోని బస్తీల్లోని మహిళలు, విద్యార్థినులు చేరి ఉచితంగా కోర్సులను నేర్చుకొని వివిధ రంగాల్లో రాణిస్తున్నారు.

రాంగోపాల్‌పేట్, జూలై 3 (ఆంధ్రజ్యోతి)

ఉపయోగకరంగా ఉంది



ఈ స్కిల్ సెంటర్‌కు వచ్చాక కుటుంబ సమస్యలను మర్చిపోయి శిక్షణ పొందుతున్నాం. మా కాళ్లపై మేము నిలబడడానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంది. ఇక్కడ అందరి సమక్షంలో నేర్చుకోవడం ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుంది.

- గీత, కళాసీగూడ నివాసి



మెహంది వేస్తున్న యువతి

అమ్మాయిలు దేనికి తీసిపోరు

అమ్మాయిలు ఏమి చేయరు అని కుటుంబ సభ్యులతో పాటు చాలా మంది అనుకుంటారు. కానీ ఈతరం అమ్మాయిలు దేనికి తీసిపోరు అని. ఏదైనా చేయాలనే తాపత్రయం ఉంటుంది. మన కాళ్లపై నిలబడితేనే ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. ఇక్కడ నేర్చుకున్న బ్యూటిషియన్ కోర్సుతో త్వరలో పార్లర్ పెట్టుకోవాలనే ఆలోచన ఉంది.

- ఆకుల నందిని, కార్ఖానా నివాసి



బాగా నేర్పుతున్నారు

చదువు రాకపోయినా స్కిల్ సెంటర్‌లో టీచర్లు ఓపికగా, అర్థమయ్యే వరకు బాగా నేర్పుతున్నారు. మాకు ఆత్మ విశ్వాసం ఎంతో పెరిగింది. మా చేతి ఖర్చు కోసం ఇంట్లో వారిని డబ్బులు అడిగే స్థితి నుంచి ఇక్కడ శిక్షణ పొందిన తర్వాత మా ఖర్చులకు మేమే డబ్బు సంపాదించుకోవడమే కాకుండా ఇంటికి ఖర్చులకు కూడా తోడుగా నిలుస్తున్నాం.

- విజయ లక్ష్మీ, ఆవుల మంద నివాసి

10 ఏళ్లుగా అటల్ బిహారి వాజ్‌పాయ్ ఫౌండేషన్ సేవలు

పదేళ్లుగా మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపర్చడానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్‌పాయ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి మహిళల కోసం స్వయం ఉపాధి శిక్షణను అందిస్తున్నారు. పాన్ బజార్‌లో ఇప్పటివరకు ఐదు బ్యాచ్‌లు శిక్షణను పూర్తి చేసుకున్నాయి.

- నీరజ, ఫౌండేషన్ కో ఆర్డినేటర్



ఉజ్జయినీ మహాకాళి ఆలయానికి పెరుగుతున్న భక్తుల రద్దీ

సికింద్రాబాద్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి ఆలయానికి లష్కర్‌తోపాటు జంటనగరాలు, రంగారెడ్డి, మెదక్ జిల్లాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. బోనాల సమయంలో రద్దీ ఎక్కువ ఉంటుందన్న కారణంతో ఇప్పుడే అమ్మవారిని దర్శించుకోవాలన్న ఆరాటంతో భక్తులు పోటెత్తుతున్నారు. దాంతో గురువారం ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యగా ఉత్తర మండల డీసీపీ రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు మహంకాళి ఏసీపీ సైదయ్య పర్యవేక్షణలో మహంకాళి ఇన్‌స్పెక్టర్ పరశురామ్ ఆధ్వర్యంలో ఆలయం లోపల, బయట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మహిళా పోలీసు సిబ్బంది సైతం విధులు నిర్వహిస్తున్నారు. గురువారం



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

కొందరు మహిళలు బోనాలతో తరలిరాగా, వారి నెత్తిన ఉన్న బోనాలు జారి పోతుండగా పోలీసు కానిస్టేబుళ్లు చూసి, సరిచేయడం భక్తుల ప్రశంసలు అందుకుంది.

నేడు శాకాంబరి అలంకారంలో అమ్మవారు

ఉజ్జయినీ మహాకాళి అమ్మవారు శుక్రవారం శాకాంబరి అమ్మవారి రూపంలో దర్శనమివ్వనున్నారు. అమ్మవారిని శాకాంబరి రూపంలో అలంకరించేందుకు ఆలయంలో



భక్తురాలి తలపై బోనం జారుతుండడంతో సరి చేస్తున్న పోలీస్ కానిస్టేబుళ్లు

ఏర్పాట్లు చేశారు. అలాగే ఆలయం లోపలి భాగాన్ని పూర్తిగా కూరగాయాలతో అలంకరించనున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్‌రెడ్డి తెలిపారు.

వైద్య చికిత్సలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడుపల్లి, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో బాధపడే వారు వైద్యం విషయంలో నిర్లక్ష్యంగా ఉండొద్దని, సకాలంలో మెరుగైన చికిత్స చేయించుకోవాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. గురువారం వెస్ట్ మారేడుపల్లిలోని తన కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 27 మందికి సీఎం సహాయ నిధి



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న తలసాని

నుంచి మంజూరైన రూ.9.10 లక్షల విలువైన ఆరిక సహాయ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ అరుణ గౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శ్రీహరి, కిషోర్, నాగులు, మహేష్ యాదవ్, లక్ష్మీపతి, ఆరీఫ్, ప్రేమ్ కుమార్, హరిసింగ్ తదితరులు ఉన్నారు.

ఎల్‌ఓసీ పంపిణీ

సీఎం, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ చొరవతో బేగంపేట డివిజన్‌లోని బ్రాహ్మణవాడికి చెందిన కొండమ్మకు చికిత్స కోసం రూ.2 లక్షల ఆర్థిక సహాయం మంజూరైంది. గురువారం వెస్ట్ మారేడుపల్లిలోని తన కార్యాలయంలో ఎల్‌ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే కొండమ్మ కుమారుడు తరుణ్‌కు అందజేశారు.

ఆహ్వానం

రాణిగంజ్ బస్ డిపో ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఆవిష్కరణకు ఈ నెల 17న హాజరు కావాలని సనత్‌నగర్ ఎమ్మెల్యేను ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ మేరకు గురువారం మారేడుపల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సంఘం గ్రేటర్ హైదారాబాద్ జోన్ గౌరవ అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నిరంజన్, జోనల్ సెక్రటరీ వెంకట్ ముదిరాజ్, డిపో చైర్మన్ సంపత్‌లు ఎమ్మెల్యే తలసానిని కలిసి ఆహ్వానం అందజేశారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటేష్ గౌడ్, వి.వెంకటేష్ తదితరులు ఉన్నారు.



అనాథలకు అల్పాహారం అందజేత

క్రిస్టియన్ డే సందర్భంగా సికింద్రాబాద్ క్లాక్‌టవర్ వద్ద అనాథలకు అల్పాహారం, బెడ్‌షీట్స్ అందించారు. క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్‌జాన్, చీఫ్ బిషప్ ఆఫ్ తెలంగాణ మోస్ట్ రెవ.డాక్టర్ విల్సన్ విజయ్ కుమార్ సింగం, రాజీవ్‌సాగర్, సంతోష్ రావు తదితరులు పాల్గొన్నారు.

● సికింద్రాబాద్ క్రిస్టియన్ ప్రెస్‌క్లబ్‌లో క్రిస్టియన్ డేను కేక్ కట్ చేసి వేడుకను జరుపుకున్నారు. ఆనంద్, జెరుషలేము మత్తయ్య, ఆండ్రూస్ జేవియర్, మోజెసెస్, రోమ్ చౌదరి, మెర్సీ, హరిత, అర్చన, తదితరులు పాల్గొన్నారు.

- (రెజిమెంటల్‌బజార్, ఆంధ్రజ్యోతి)

మహాకాళి జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు

● డీజేలకు అనుమతి లేదు : డీసీపీ రష్మి పెరుమాళ్

అడ్డగుట్ట, జూలై 3 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్‌లోని మహాకాళి జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపారు. గురువారం నార్త్‌జోన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో డీసీపీ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకునేందుకు బోనంతో వచ్చే మహిళలకు ప్రత్యేక క్యూ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫలహారబండ్ల నిర్వాహకులు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదన్నారు. జాతరలో అధికారులు, పోలీసులు భక్తులకు ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సమ్మెకు పెన్షనర్స్ అసోసియేషన్స్ మద్దతు

చిలకలగూడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే ట్రేడ్ యూనియన్ల సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు నేషనల్ కోఆర్డినేటింగ్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్స్, తెలంగాణ కోఆర్డినేటింగ్ కమిటీ అధ్యక్షుడు ఎస్.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తేదీ ఉదయం సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరాపార్క్ వరకు నిర్వహించే భారీ ర్యాలీలో పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్‌లో ఆమోదించిన పెన్షన్ వ్యాలిడేషన్ బిల్లు ఉపసంహరించాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, 8వ వేతన అమలు ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అరికట్టాలి

పద్మారావునగర్, జూలై 3(ఆంధ్రజ్యోతి): ఆలయాల పేరిట ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగాన్ని సంబంధిత అధికారులు అరికట్టాలని బన్సీలాల్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. పద్మారావునగర్‌లోని దండు ఎన్‌క్లేవ్ ప్రాంగణంలో గురువారం బన్సీలాల్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐతా చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాకాళి జాతర బోనాల పండుగ నిర్వహణకు ప్రభుత్వ అందిస్తున్న ఆర్థిక సహాయం దుర్వినియోగమవుతుందని ఆరోపించారు. ఆలయాల పేరిట కొందరు స్థానిక నాయకులు ఈ సొమ్మును స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకొంటున్నారని, దానిని అరికట్టటానికి దేవాదాయశాఖ అధికారులు పూనుకోవాలని అన్నారు. పద్మారావునగర్ దండు ఎన్‌క్లేవ్‌లోని ఆలయ ప్రాంతాన్ని గురువారం దేవాదాయ శాఖ అధికారి సైదులు పరిశీలించారని తెలిపారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో లేని ఆలయాలకు సంబంధిత ఆలయ కమిటీల పేరిట ప్రభుత్వ సొమ్మును అడ్డంగా దోచుకొంటున్నారని అన్నారు. కొన్ని ఆలయాల్లో ఒకే ఆలయం పేరిట ఇద్దరు వ్యక్తులు ప్రభుత్వ సొమ్మును అనుభవిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటివరకు ఆలయాల పేరిట ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసిన వ్యక్తులను గుర్తించి, చర్యలను చేపట్టి సొమ్మును రికవరీ చేయాలని డిమాండు చేశారు. సమావేశంలో చంద్రశేఖర్, కాంతారావు, క్రిష్ణ ముదిరాజ్, భీంరావు, సాయిసందీప్, నస్రీన్ బేగం, శిల్ప, భాగ్యమ్మ, దీపిక, ఉమ, ఆయూబ్‌లు పాల్గొన్నారు.



ఆలయ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న దేవాదాయ శాఖ అధికారి



మెట్టుగూడ జంక్షన్‌లో అధికారులతో కలిసి సర్వే నిర్వహిస్తున్న కార్పొరేటర్ సునీత

మెట్టుగూడ జంక్షన్ సుందరీకరణకు సర్వే

చిలకలగూడ, జూలై 3 (ఆంధ్రజ్యోతి): మెట్టుగూడ జంక్షన్‌ను అందంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత తెలిపారు. గురువారం ఏఈ సజదా, డీఈ రంజిత్‌లతో కలిసి సర్వే నిర్వహించారు. నగర సుందరీకరణలో భాగంగా జంక్షన్లను అభివృద్ధి చేసి అందంగా తీర్చిదిద్దనున్నట్లు ఆమె తెలిపారు.



రైల్వే సంచాలన్ భవన్‌లో నిర్వహించిన ఆధార్ సేవలు

రైల్వే ఉద్యోగులకు ఆధార్ సేవలు

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : రైల్వే కార్మికులు, ఉద్యోగులతో పాటు కుటుంబ సభ్యులకు ఆధార్ సేవలు సికింద్రాబాద్ సంచాలన్ భవన్‌లో నిర్వహిస్తున్నామని ఆధార్ సేవ నిర్వాహకులు సుధీర్ కుమార్ తెలిపారు. మొదటి రోజు రైల్వే కార్మికులు తమ ఆధార్ కార్డుల్లో పేరు తప్పున్నా, సెల్‌ఫోన్ నంబరు ఎన్‌రోల్ చేసుకోవాలన్నా ఇక్కడ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. 4వ తేదీ వరకు రైల్వే కార్మికులు ఉద్యోగులు ఈ సేవలు వినియోగించుకోవాలని అన్నారు. మొదటి రోజు రైల్వే కార్మికులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలోనే పాల్గొన్నారని తెలిపారు.



అషూర్‌ఖానాలో కూర్చోబెట్టిన పీర్లు

అషూర్‌ఖానాలో మొహర్రం వేడుకలు

తిరుమలగిరి జూలై 3 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి విలేజ్ లాల్‌బజార్‌లో మొహర్రం 7వ రోజు వేడుకలు జరిగాయి. పీర్లను లాల్‌బజార్ నుంచి తిరుమలగిరి విలేజ్ వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లి అషూర్‌ఖానాలో కూర్చోబెట్టిన పీర్లకు కట్టారు. అనంతరం పీర్లను ఎత్తుకుని అశ్రుకాన ముందు ఏర్పాటు చేసిన నిప్పుల్లో నడిచారు. మరలా పీర్లను అషూర్‌ఖానాలో కూర్చోబెట్టారు. 9వ రోజు వరకు ఇదేవిధంగా జరుగుతుందని నిర్వాహకులు వెల్లడించారు.


రైలుకింద పడి బీటెక్ విద్యార్థి ఆత్మహత్య



సాయి ప్రకాశ్

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, జూలై 3 (ఆంధ్రజ్యోతి) : వ్యక్తిగత కారణాలతో ఓ బీటెక్ విద్యార్థి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన బీబీనగర్ రైల్వేస్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం మహబుబ్‌నగర్ జిల్లా బెల్లపల్లి ప్రాంతానికి చెందిన శ్రీనివాస్ కుమారుడు చీర సాయి ప్రకాశ్(22) మాతృశ్రీ ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతున్నాడు.గురువారం ఘట్‌కేసర్-బీబీనగర్ రైల్వేస్టేషన్ల మార్గమధ్యలో వ్యక్తిగత కారణాలతో ప్రకాశ్ చార్మినార్ ఎక్స్‌ప్రెస్ రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని రైల్వే పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గాంధీ ఆస్పత్రి నుంచి రోగి అదృశ్యం



రోశయ్య (ఫైల్)

బౌద్ధనగర్, జూలై 3 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ రోగి అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి గ్రామానికి చెందిన పల్లె రోశయ్య(60) మద్యానికి బానిస కావడంతో పాటు కాలేయ సమస్యతో బాధపడుతున్నాడు. దీంతో భార్య సైదమ్మ 1వ తేదీన గాంధీ ఆస్పత్రితో భర్తను చేర్పించి సహాయకురాలిగా ఉంది. రెండో తేదీ సాయంత్రం నాలుగు గంటలకు సైదమ్మ పనిమీద ఆస్పత్రి బయటకు వెళ్లి తిరిగి వచ్చేసరికి బెడ్‌పై భర్త కనిపించలేదు. భర్త కోసం ఆస్పత్రి చుట్టుపక్కల గాలించినా ఫలితం లేదు. దీంతో ఆమె తన భర్త కనిపించటం లేదని బుధవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.